neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 08 మంగళవారం, సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :290 పేజీలు 12 వెల : 5/-

## పోలీస్ ఎన్నికల్లో ఆర్మూర్ సిబ్బందికి కీలక పదవులు

(నీలగిరి వార్త)ఆర్మూర్, న్యూస్ సెప్టెంబర్ 0 2:

నిజామాబాద్ జిల్లా పోలీసు ఎన్నికల్లో ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి కీలక పదవులు దక్కాయి. ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎర్రపాటి శ్రీనివాస్ జిల్లా ప్రెసిడెంట్‌గా, ఎస్సై యాసిర్ అరాఫత్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఆర్మూర్ ఏసీపీ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీజ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్తో పాటు ఆర్మూర్ డివిజన్ పోలీస్ సిబ్బంది అభినందించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ పదవుల్లో సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసు ఎన్నికల్లో ఆర్మూర్ సిబ్బందికి ప్రాధాన్యత కలిగిన పదవులు లభించడం పట్ల పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## భారత చరిత్రలో మహిళలది
# కీలక పాత్ర...



- దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది వారే
- భారత చరిత్రలో మహిళలే అసలైన మార్పునకు మార్గదర్శకులన్న ఓం బిర్లా
- స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు మహిళల పాత్ర కీలకమని వెల్లడి
- నేటి మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని వ్యాఖ్య
- మహిళా శాసనసభ్యుల కోసం జాతీయ మహిళా కమిషన్ ప్రత్యేక వర్క్‌షాప్

భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

...మిగతా 2 లో...

## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్
# వార్నింగ్..!



- డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు
- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సహా పలువురు సీనియర్ నేతలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

...మిగతా 2 లో...

## తెలంగాణలో కోటి ఓట్ల
# తొలగింపునకు కుట్ర



- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు

తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవు తోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలే పారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.

...మిగతా 2 లో...



## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

- స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు
- వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- తాతా మధును బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దరిమిలా తెలంగాణ రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది.

...మిగతా 2 లో...

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసన మండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమ వారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యం తరకర మైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు.

...మిగతా 2 లో...

# అసెంబ్లీలో రచ్చ...

### బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం



- 22-ఏపై చర్చకు బీజేపీప సభ్యుల పట్టు
- భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు
- బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని...

...మిగతా 2 లో...

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను
# వదిలిపెట్టం...



- బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా అడ్డుకోవాలనే కుట్రతో రేవంత్ ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వ్యాఖ్య
- శాసనసభ కౌరవసభలా మారిందని విమర్శ

02

## తాతా మధును బర్తరఫ్ చేయాలి

- స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఏలేటి



హైదరాబాద్,సెప్టెంబర్1 నీలగిరి వార్త:

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్యేల తరఫున స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

# ఇది దుశ్శాసన సభ...

### మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

- శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళితే ఉక్కుపాదం మోపారన్న కేటీఆర్
- తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదని వెల్లడి
- ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆరోపణ



ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మ రించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...



## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోలీసులకు ఆదేశం
- ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్,సెప్టెంబర్1 నీలగిరి వార్త:

తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది.

...మిగతా 2 లో...

# మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు సహజమేనని, కానీ మహిళలపై అనుచితమైన, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు. డీఎంకేకు ఓటు వేయని ప్రజలను ఆ పార్టీ నేతలు విమర్శించడంపై ఆయన మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించకపోవడం వల్లే డీఎంకే నేడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని విజయ్ విమర్శించారు. అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, డీఎంకే బండారం మొత్తం అధికారిక రికార్డుల్లో, అసెంబ్లీ లైబ్రరీలో అందుబాటులో ఉందని విజయ్ అన్నారు. 1977 నాటి సర్కారియా కమిషన్ నివేదికను ఆయన ఉటంకించారు. వీరాణం పైప్‌లైన్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టులు ఇచ్చేందుకు కమీషన్లు డిమాండ్ చేశారని, ఒక నిర్దిష్ట కంపెనీకి అనుకూలంగా వ్యవహరించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేగాక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలను కూడా విజయ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ ఫండ్ల పేరుతో పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారని, కొన్ని లావాదేవీలలో 7.5 నుంచి 10 శాతం వరకు కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వి. సెంథిల్ బాలాజీ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. ఈ అక్రమ లావాదేవీలలో మాజీ మంత్రికి సంబంధించిన అధికారులు, వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారని విజయ్ తెలిపారు. ఈడీ ఆరోపణలకు సంబంధించి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ పేర్లను కూడా ఆయన ప్రస్తావించారు. అయితే, ఇవి కేవలం ఏజెన్సీ చేసిన ఆరోపణలు మాత్రమేనని, కోర్టులో ఇంకా రుజువు కాలేదని గమనించాలి. డీఎంకే అవినీతికి సంబంధించిన రికార్డులు చాలా ఉన్నాయని, అవన్నీ చదవాలంటే దాదాపు రెండు రోజులు పడుతుందని, అందుకే సభలో కేవలం సారాంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నానని విజయ్ చెప్పారు. ఇప్పటికే బహిరంగ రికార్డుల్లో ఉన్న ఆధారాల కోసం డిమాండ్ చేయడం మాని, తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డీఎంకేకు సవాల్ విసిరారు. తాను పదవి కోసమో, అధికారం కోసమో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, ఎన్టీ రామారావు వంటి మహనీయుల వారసత్వాన్ని గుర్తుచేస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై ప్రజల అభిమానమే అంతిమంగా గెలుస్తుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# నల్గొండ

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

కొడంగల్‌లో 81 వేల ఓట్లు తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సారంపల్లి సేవలు చిరస్మరణీయం రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

# అసెంబ్లీలో రచ్చ...

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

మొదటిపేజీ తరువాయి

బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు. ప్రొసీజర్ ప్రకారం సభ నడవాలని అన్నారు. 22-ఏపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి

శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# తాతా మధును బర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే దీనిపై సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధు కావాలని మాట్లాడారా లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించిన ఏలేటి... ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన సదరు ఎమ్మెల్సీని పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సభలో తీవ్రస్థాయిలో మండిపడుతూ, కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని, మధుపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు జరిగిన తీవ్ర పరాభవంపై మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. మరోవైపు 22-ఏ నిషిద్ధ భూముల వివాదంపై ప్రభుత్వాన్ని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. 22-ఏ భూముల్లో జరిగిన అక్రమాలపై స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డే క్షమాపణలు చెప్పాలని, అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సభలోనే స్పష్టమైన హామీ ఇస్తే తమ నిరసనను విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. 'ధరణి'పై నిజంగానే ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని నిలదీసిన ఆయన... ఒకవేళ జరిగితే ఆ ఆడిట్ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఇది దుశ్శాసన సభ...

## మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో 'స్మాష్ ది పాట్రియార్కీ' అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు'' అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే... కోవ లక్ష్మి అడ్డుకోకపోయి ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని, ఈ ఘటనతో సునీతమ్మ కంటనీరు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభలా కాకుండా దుశ్శాసన సభలా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీనియర్ నాయకురాళ్ల పట్ల జరిగిన ఈ దాడి, అనాగరిక ప్రవర్తన వెనుక స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందే తప్ప మరొకటి కాదని కేటీఆర్ ఆరోపించారు.

# మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం...

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తిన ఆయన... అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, మేం అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? నల్ల టీషర్టులపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం నేరమా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు లేదా?" అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో అభివర్ణించారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై జరిగిన ఈ దాడులు, అక్రమ అరెస్టులన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర...

మొదటిపేజీ తరువాయి

వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది" అని కొనియాడారు. దేశం సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ, తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు" అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, కీలక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఆందోళనల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌లను సీఎం స్వయంగా పరిశీలించి, అధికారులను ఆరా తీశారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంతో భేటీ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన దళిత ఎమ్మెల్యేలు... బీఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని... సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సీఎం కార్యాలయం విడుదల చేసింది.

# నేడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, నీలగిరి వార్త

యునెస్కో సెప్టెంబర్ 8వ తేదీని అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం గా ప్రకటించింది. దీనిని నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాము. ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. దీని ముఖ్య ఉద్దేశం అక్షరాస్యతను వ్యక్తులు మరియు సంఘాలకు అందించడం. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

# అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మంథని ప్రతినిధి, న్రీలగిరి వార్త, సెప్టెంబర్ 07:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మంథని మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు పేరుతో నిర్మించిన దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రివర్గ సభ్యులు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# ఉచిత కంటి శిబిరం ఏర్పాటు అభినందనీయం

**ఉచిత కంటిపొర శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ నీలగిరి వార్త**

పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ మండలం పడమటిపల్లిలో పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ మరియు హైదరాబాద్‌కు చెందిన శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటిపొర శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స అందించేందుకు ఇటువంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు సకాలంలో వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి,నాగవరం వెంకటేశ్వర్ రావు ,వెంకటయ్య,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి , కొమ్ము రామస్వామి,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.






# దేవరకొండ నూతన సబ్ కలెక్టర్‌గా కరోలిన్ చింగ్టియాన్ మావి

**సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి**

**పద్మప్రియ బదిలీతో దేవరకొండ సబ్ డివిజన్ బాధ్యతలు**

**దేవరకొండ నీలగిరి వార్త :**

దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా కరోలిన్ చింగ్టియాన్ మావి, ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు దేవరకొండ సబ్ డివిజన్‌లో సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించినపి. పద్మప్రియ బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కరోలిన్ చింగ్టియాన్ మావిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సమాచారం వెలువడింది.కరోలిన్ చింగ్టియాన్ మావి ఐఏఎస్ అధికారి కావడంతో దేవరకొండ సబ్ డివిజన్‌కు సుమారు ఐఏఎస్ స్థాయి అధికారి బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం. రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేయడం సబ్ కలెక్టర్‌గా ఆమె బాధ్యతల్లో కీలకంగా ఉండనున్నాయి.ఐఏఎస్ అధికారి రాకపై హర్షం దేవరకొండ సబ్ డివిజన్‌కు ఐఏఎస్ స్థాయి అధికారి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం పట్ల స్థానిక అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగడంతో పాటు ప్రజా సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కరోలిన్ చింగ్టియాన్ మావి సబ్ డివిజన్‌కు సంబంధించిన పరిపాలనా అంశాలు, అధికారుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై దృష్టి సారించనున్నట్లు సమాచారం.



# దేవరకొండ చారిత్రక కీర్తికి రాష్ట్రస్థాయి పట్టం

**బొమ్మలపల్లకి' తృతీయ పురస్కారం అందుకున్న యూనుస్ పర్వాన్**

**హైదరాబాద్ / దేవరకొండ నీలగిరి వార్త:**

తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటేలా 'కొత్త తెలంగాణ చరిత్ర బృందం' నిర్వహించిన ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి 'బొమ్మలపల్లకి - తెలంగాణ దృశ్యవైభవం' వీడియోగ్రఫీ పోటీల్లో దేవరకొండ కీర్తి ప్రతిష్టలు మరోసారి ఇనుమడించాయి. ప్రముఖ డాక్యుమెంటరీ దర్శకుడు, చరిత్రకారుడు యూనుస్ పర్వాన్ రూపొందించిన ప్రత్యేక వీడియో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి, దేవరకొండ చారిత్రక వైభవానికి అరుదైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది.ఘనంగా పురస్కార ప్రదానోత్సవం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఈ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా యూనుస్ పర్వాన్ ఈ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు:కొత్త తెలంగాణ చరిత్ర బృందం అధ్యక్షుడు రామోజు హరగోపాల్ ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మణికొండ వేదకుమార్ ప్రముఖ పురావస్తు నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తదితరులు ఈ పురస్కారాన్ని అందజేసి అభినందించారు. డాక్యుమెంటరీ ముఖ్యాంశాలు దేవరకొండ చారిత్రక నేపథ్యాన్ని, నూతన సాంకేతికతను జోడించి అద్భుతమైన దృశ్యకావ్యంగా మలచడంలో దర్శకుడు ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. ఈ డాక్యుమెంటరీలోని ప్రధానాంశాలు: చారిత్రక నేపథ్యం: తెలంగాణ చరిత్రతో పాటు దేవరకొండ ఊరు, శత్రుదుర్భేద్యమైన దేవరకొండ ఖిల్లా ఘనమైన చారిత్రక నేపథ్యాన్ని, కోట వైభవాన్ని సమగ్రంగా అన్వేషించి ఈ వీడియోను తీర్చిదిద్దారు. అంతరిస్తున్న వారసత్వం కాలగర్భంలో కలిసిపోతున్న పురాతన వస్తువులు మరియు అలనాటి చారిత్రక సంపదను కళ్లకు కట్టేలా ఆవిష్కరించారు.గ్రామీణ జీవనం సంస్కృతి: తెలంగాణ సంప్రదాయ ఆహార సంస్కృతి, పండుగలు, వంటకాలు మరియు వందేళ్ల కిందటి నాటి గ్రామీణ జీవనశైలిని ఇందులో అద్భుతంగా చూపించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మేజిక్: దాదాపు రెండు నెలల పాటు శ్రమించి, ఆధునిక ఏఐ విజువల్స్ మరియు దేవరకొండ సహజ దృశ్యాలను సుందరంగా మేళవించి ఈ దృశ్య కావ్యాన్ని రూపొందించారు.ప్రపంచవ్యాప్త గుర్తింపు: 'కొత్త తెలంగాణ చరిత్ర బృందం' యూట్యూబ్ ఛానెల్ ద్వారా ప్రసారమైన ఈ డాక్యుమెంటరీ ద్వారా దేవరకొండ చరిత్ర భారతదేశంతో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రేక్షకులకు చేరువైంది.పర్యాటక





అభివృద్ధికి బాటలు ఢ కృతజ్ఞతలు ఈ డాక్యుమెంటరీ ప్రసారం కావడం ద్వారా దేవరకొండ చారిత్రక ప్రాధాన్యం మరింత విస్తృతంగా వెలుగులోకి వచ్చిందని, భవిష్యత్తులో ఇక్కడి పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెంది ఎంతోమంది పర్యాటకులు తరలివచ్చేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని యూనుస్ పర్వాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.ఈ విజయం సాధించడంలో తమ వంతుగా సహకరించిన మిత్రులకు, దేవరకొండ ప్రజలకు, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న చరిత్ర అభిమానులకు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులకు, అలాగే ఈ వీడియోను వీక్షించి, లైక్ చేసి, కామెంట్ చేసి, షేర్ చేసిన జాతీయ మరియు అంతర్జాతీయ ప్రేక్షకులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చిరుత సంచారం పై తేల్చుకోలేని ఫారెస్ట్ అధికారులు

**పీఏ పల్లి దేవరకొండ నీలగిరి వార్త:**

పీఏ పల్లి మండలంలోని చిలకమర్రి శివారు ప్రాంతాలలో ఆదివారం రాత్రి చిరుత సంచరించినట్లు సోషల్ మీడియావేదికగా చెక్కర్లు కొట్టాయి. దీంతో సోమవారం ఆ సమాచారాన్ని అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చేపూరి రాములు తన సిబ్బందితో కలిసి చిరుత సంచరించిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.చిరుత సంచరించినట్టుగా ఎలాంటి ఆధారాలు గుర్తించలేదుచిరుత జనావాసాలకు వచ్చినప్పుడు వాటిని ఆ ప్రాంతంలో గుర్తించేందుకు వేలిముద్రలను పరిగణలోకి తీసుకుంటారు. చిలకమర్రి శివారు ప్రాంతాల్లో సంచరించినట్లుగా అందిన సమాచారంపై వేలిముద్రలను గుర్తించేందుకు బృందం ఉదయం నుండి శ్రమించారు. ఎలాంటి వేలిముద్రలు లేకపోవడంతో చిరుత పులి



సంచరించలేదని జిల్లా అధికారులకు సమాచారం అందిస్తున్నారు కానీ ఆదివారం రాత్రి చిలకమర్రి శివారు ప్రాంతాలలో వర్షం కురిసినట్లుగా రైతులు



చెబుతున్నారు. వర్షం కురిచినట్లయితే పాదముద్రలు కూడిపోయేటువంటి అవకాశం ఉందని పలువురు ఆ ప్రాంత రైతులు అంటున్నారు.చిరుత సంచారంతో భయాందోళనలకు గురవుతూ ఎప్పుడు ఏం జరుగుతుందని పశువుల కాపరులు కొట్టంలో ఉన్నటువంటి పశువులను ఇళ్ళలోకి తెచ్చుకుంటున్నారు. భయాందోళన చెందాల్సిన అవసరం లేదు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చేపూరి రాములు తాము అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నామని బిహారి కూలీలు చెప్పినట్లుగా ఈ ప్రాంతంలో చిరుత సంచరించినట్లుగా ఆనవాలేమీ కనిపించలేదని రైతులు ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపారు.

# భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు

**గ్రామసర్పంచ్ కంపాటి వెంకటేశ్వర్లు**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 7**

మునగాల:వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ కంపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈసందర్భంగా గ్రామసర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వర్షాకాలంలో కురిసే ప్రతి చుక్క నీటిని సంరక్షించి భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి పరిసరాల్లో, ప్రభుత్వ భవనాలు,పాఠశాలలు, ఇతర అవసరమైన ప్రదేశాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.నీటిసంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, "నీటి ప్రతి చుక్కను ఒడిసిపడితేనే భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించగలం. ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి" అని సర్పంచ్ పిలుపునిచ్చారు.గ్రామప్రజల సహకారంతో గ్రామాన్ని జల సంరక్షణలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కంపాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# గణపవరం గ్రామంలో మూడు ప్రధాన సమస్యలు పరిష్కరించాలి"

**"ఎంపీడీవోకు ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేసిన"**

**"మునగాల మండలవార్డు మెంబర్స్ ఫోరం మండల అధ్యక్షులు సూరేపల్లి ఉప్పలయ్య"**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 07**

మునగాల:మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని మూడు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజల తరపున వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మునగాల మండల వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడు, 10వ వార్డు సభ్యుడు సూరేపల్లి ఉప్పలయ్య తెలిపారు.ప్రజలకు కనీస తాగునీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఎస్సీ కాలనీలో వెంటనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామంలోని విద్యార్థులు, యువత, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గణపవరం గ్రామంలో వెంటనే గ్రంథాలయం ఏర్పాటు చేసి, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, పఠన గది,ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.అలాగే ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉందని, సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాటర్ ప్లాంట్, గ్రంథాలయం,ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన అత్యవసర సమస్యలను అధికారులు పరిశీలించి కాలయాపన చేయకుండా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.ఈకార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు, మునగాల మండల వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడు సూరేపల్లి ఉప్పలయ్య, 2వ వార్డు సభ్యుడు సూరేపల్లి రమేష్, 9వ వార్డుసభ్యురాలు నెమ్మది ప్రియాంక, 8వ వార్డుసభ్యురాలు మాతంగి జయమ్మ, 6వ వార్డు సభ్యుడు సీతారామయ్య, సూరేపల్లి శ్రీను,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# చందా లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 7**

మునగాల:బీ.సీ.యువజన సంఘంజాతీయకార్యదర్శి చందా సైదాబాబు తల్లి గారైన చందా లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా బీ.సీ.విద్యార్థి సంఘంజాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సోమవారం ముకుందాపురంలోని ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాధలకు పండ్లు పంపిణీ చేశారు,ఈసందర్భంగా చందా లక్ష్మమ్మ,ఆశయసాధన కోసం భవిష్యత్తులో వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తామని వారన్నారు, ఈకార్యక్రమంలో ఇందిరాఅనాధ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ,బీ.సీ. యువజనసంఘం మండల అధ్యక్షుడు బాల బోయిన నగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డ సంజనకు డాక్టర్ సీటు

- ఘనంగా సన్మానించిన గ్రామపంచాయతీ సర్పంచ్

**తాండూరు, సెప్టెంబర్ 7 :**

పేదింటి బిడ్డ సంజనకు డాక్టర్ సీటు రావడంతో ఘనంగా సన్మానం చేశారు. పేద, అణగారిన వర్గాల కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదివి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎన్కతల గ్రామానికి చెందిన సంజనను గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం సంజనను శాలువాతో సత్కరించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సంజన ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఆమె కుటుంబానికే కాకుండా మొత్తం ఎన్కతల గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సవాళ్లు ఎన్ని ఎదురైనా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంజన తన విజయంతో నిరూపించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, ముఖ్యంగా యువతులు సంజనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. చదువే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంలో ఎలాంటి వెనుకడుగు వేయకూడదని అన్నారు. సంజన విజయం గ్రామంలోని మరెంతో మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, ఆమె బాటలో మరిన్ని కుటుంబాల నుంచి విద్యార్థులు ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య అందని రోజుల్లోనే వారికి విద్య, సమానత్వం, హక్కులు కల్పించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నతమైన పోరాటం చేశారని గుర్తుచేశారు. మహిళలు చదువుకుంటేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని అన్నారు. మహిళలకు విద్యా హక్కు, సమాన హక్కులు, గౌరవంగా జీవించే అవకాశాల కోసం అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగానే నేడు సంజన వంటి ఎంతోమంది మహిళలు ఉన్నత విద్యను



అభ్యసించి వైద్యులు, ఇంజనీర్లు, అధికారులు వంటి ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారని మల్లేశం అన్నారు. "అవకాశం లభిస్తే అణగారిన వర్గాల పిల్లలు కూడా ఆకాశమే హద్దుగా ఎదగగలరని సంజన నిరూపించిందన్నారు. ఒకప్పుడు మహిళలకు చదువు అందని పరిస్థితులు ఉన్న ఈ దేశంలో, నేడు ఒక గ్రామీణ యువతి ఎంబీబీఎస్ సీటు సాధించి డాక్టర్‌గా ఎదగబోతుండటం అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబమన్నారు. సంజన విజయం కేవలం ఒక విద్యార్థి విజయం కాదని గ్రామీణ, అణగారిన వర్గాల యువతలో కొత్త ఆశలను నింపే విజయం" అని కట్టెల మల్లేశం అన్నారు. సంజన భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆమె విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి గ్రామం నుంచి మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, ప్రజలు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ప్రముఖ నాయకులు లంబడి సురేష్, శనేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు మేతరి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు డప్పు పోచయ్య, తలారి ఆనంద్ గ్రామపంచాయతీ సిబ్బంది, పలు యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య గృహప్రవేశం లో పాల్గొన్నా

చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

నవాబుపేట్ మండలం కేంద్రంలోని ఆర్కతల గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా. చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేనా బీమ్ భరత్ పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు నూతన గృహాన్ని సందర్శించి అక్కడనుండి మాజీ సర్పంచ్. వడ్డే రాములు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి ఎలాంటి అధైర్యానికి గురికాకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. కాసేపు మాజీ సర్పంచ్ తో ఆరోగ్యాన్ని మంచి ఆసుపత్రులు చు యించుకొని ధైర్యంగా ఉండాలని ఎల్లప్పుడూ ఆ దేవుడు ఆశీస్సులు నీ పైన ఉంటాయని మళ్లీ రాజకీయాల్లో చు రుకుగా పాల్గొనాలని. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, నవాబుపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు, కావలి







కొండలు యాదవ్,, బి బ్లాక్ అధ్యక్షులు, పోలీస్ మధుసూదన్ రెడ్డి, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు పులుమామిడి గ్రామ సర్పంచ్ దాన నర్సింలు, గణపురం ప్రసాద్, నాయకులు. దశరథ్, లక్ష్మణ్, సురేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, సంజీవరెడ్డి, బాగయ్య, పోలీస్ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యతో కేశవపల్లి రైతుల అవస్థలు

కరెంట్ లేక క్యారెట్. కూరగాయలు పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన

ఉదయం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు త్రీఫేస్ కరెంటు ఉంటేనే పంటలు సాగు చేసే అవకాశం ఉంటుందని రైతులు తెలుపుతున్నారు

నవాబుపేట మండల.ఎ.ఈ.శ్రీకాంత్ రెడ్డికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సరైన సమాధానం ఇవ్వడం లేదు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు

వెంటనే మా గ్రామంలో కరెంటు సమస్యను తీర్చాలి లేదంటే పెద్ద ఎత్తున మండలంలో ధర్నాకు కూర్చుంటాం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేటమండలం:**

నవాబుపేట్ మండలం కేశవపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో నీరు అందక క్యాబేజీ, క్యారెట్ తదితర కూరగాయ పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఒక్కోసారి ఒక్కో కారణం చెబుతూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కరెంట్ లేకపోవడంతో పంటలకు నీరు పెట్టలేక



తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కేశవపల్లి లైన్‌మెన్ రమేష్ నాయక్‌ను వివరణ కోరగా, కొన్ని కారణాల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడిందని తెలిపారు. చిట్టిగిద్ద అగ్రికల్చర్ ఫీడర్‌లో సమస్య కారణంగా కేశవపల్లి రైతులకు విద్యుత్ ఇబ్బంది తలెత్తిన మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా కొనసాగుతోందని, ఇకపై ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ రైతులు మహిపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, గౌండ్ల చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు పొలాలలో పని చేయడానికి పరిమితం అవుతామని ప్రతి కుటుంబం పంట పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తామని. అలాంటి సమయంలో విద్యుత్ సరిగా లేకపోతే వేసిన పంటలు ఎండిపోవడానికి చాలా అవకాశాలున్నాయని వారు పేర్కొన్నారు. కేశవ్ పల్లి గ్రామంలో ప్రతి రైతు క్యారెట్ పంటను నిరంతరం పండించడంలో ముందుంటామని గ్రామంలో కరెంటు







సమస్యతో పొలాల్లో నీరు పంటలకు అందించలేకపోవడంతో పంటలు ఎండిపోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని దీనిపై. నవాబుపేట్ మండల ఏఈ శ్రీకాంత్ రెడ్డికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా కానీ ఫోను లేపి సరియైన సమాధానం ఇవ్వలేకపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఎలాగైనా మాకు త్రీఫేస్ కరెంటు కచ్చితంగా ఉదయం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు కరెంట్ అధికారులకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తున్నామని ఏ ఒక్క కుటుంబం కూడా బిల్లు కట్టకుండా ఉండలేరని అదేవిధంగా ప్రతి మూడు కుటుంబాలకు ఒక ట్రాన్స్ఫారమును సొంత ఖర్చులతో బిగించుకోవడం జరుగుతుందని అయినా కూడా మాకు సరైన కరెంటు ఇవ్వలేకపోతున్నారని రైతులు తెలిపారు ఇలాగే కొనసాగితే పంటలు పూర్తిగా ఎండిపోయే అవకాశాలు చాలా మటుకు ఉంటాయని తెలిపారు వెంటనే కరెంటు సమస్యను తీర్చవలసిందిగా గ్రామ రైతులు తెలిపారు లేదంటే కరెంటు సమస్యపై పై అధికారుల దగ్గరికి వెళ్లి పెద్ద ఎత్తున ధర్నాకు దిగడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండలంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన

యూట్యూబర్ హమర్ ప్రసాద్ వెంటనే చర్యలు తీసుకోవాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో అంబేద్కర్ సంఘాలు నేడు భారీ ధర్నా నిర్వహించాయి. యూట్యూబర్ హమారా ప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను, రాస్తున్న 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని వ్యతిరేకిస్తూ ఈ ధర్నా చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కి పూలమాల వేసి ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ సంఘాలు, దళిత , యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. "జై భీమ్ - జై అంబేద్కర్" నినాదాలతో నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా మాట్లాడటం రాజ్యాంగాన్ని అవమానించడమేనని నాయకులు మండిపడ్డారు. అంబేద్కర్ ను కించపరిచే 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని నిషేధించాలి. ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పోలీసులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కోట్లాది మంది దళిత, బహుజనుల ఆరాధ్యుడు అంబేద్కర్ పై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన పోలీసులు.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. సామ వెంకటరెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, ఉల్మామిడి గ్రామ సర్పంచ్ దాన నర్సింలు , నారగూడెం గ్రామ నాయకులు దశరథ్,సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్, దళితరత్న అవార్డు గ్రహీత శివరాజ్, ఆనందం, ఏసుదాసు, బి శ్యామ్ రావు, బద్రి, లక్ష్మణ్, నింగి జాన్, గేటు వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం,శాంత కుమార్, ఎకమామిడి నవోదయ యువజన సంఘం అధ్యక్షులు ఈశ్వర్,ఉపాధ్యక్షులు నర్సింలు, కావలి భాస్కర్,విరిచ్ కమల్, రామచందర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





# సిఎంఆర్ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి నుండి తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆధ్వర్యం లో మంజూరు అయిన చెక్కులను లబ్ధి దారులకి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్‌లి లబ్ధిదారులకు అందజేశారు. నవాబ్ పెట్ ,మండలనికి సంబంధించిన కొన్ని చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు . వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ,నవాబుపేట మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి , మాజీ అధ్యక్షులు. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి.మేడి పల్లి వెంకటయ్య , బి బ్లాక్ అధ్యక్షులు, పోలీస్ మధుసూదన్ రెడ్డి గణపురం ప్రసాద్ ప్రసాద్, , నవాబుపేట్ మండల సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు దాన నరసింహులు , నరేగూడ సర్పంచ్ దీపికా దశరథ్, యావపూర్ సర్పంచ్ శివ నీల లక్ష్మణ్,బీసీ సెల్ అధ్యక్షులు. శ్రీధర్, సంజీవరెడ్డి, మట్టి మీద పల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, సంగమేష్, తిమ్మారెడ్డిపల్లి ఉపసర్పంచ్ తంగేడుపల్లి మల్లేష్, అశోక్,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






# వినాయక ఆగమన్ ప్రోగ్రాం నిర్వహించడానికి అనుమతులు లేవులి

కామారెడ్డి పట్టణ సీఐ నరహరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాలను తీసుకుని వచ్చేటప్పుడు కొత్తగా ఆగమన్ అనే ప్రోగ్రాం నిర్వహించడానికి పర్మిషన్ అడుగుతున్నారు. ఈ యొక్క ఆగమననే ప్రోగ్రామ్కు ఎక్కడా కూడా అనుమతులు లేవు, కావున కామారెడ్డి పట్టణ ప్రజలు మరియు గణేష్ సహా నిర్వహకులకు తెలియజేయునది ఏమనగా ఆగమన్ ప్రోగ్రాం నిర్వహించకూడదని అందరికీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తరపున విన్నవించుచున్నాము. అదేవిధంగా గణేష్ విగ్రహాలను ప్రతిష్టించిన తర్వాత గాని ప్రతిష్టించేటప్పుడు, నిమజ్జనం అప్పుడు కానీ డీజే పెట్టడం పూర్తిగా నిషేధం కావున ఎవరు కూడా డీజె పెట్టడం చేయకూడదు అని తెలియజేశారు.



## తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భారీ బహిరంగ సభ

**పటాన్ చేరు నీలగిరి వార్త ..**

తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య ఆధ్వర్యంలో, 06 సెప్టెంబర్ 2026, ఆదివారం పటన్‌చెరువు ప్రభు త్వ ఆసుపత్రి ఎదుట భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.సభలో ప్రధాన డిమాండ్లు:1977 పి.వో.టి. చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి, అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలి.ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల వద్ద ఉన్న అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకోకూడదు.ఇప్పటికే ల్యాండ్ పూలింగ్ పేరుతో ప్రభుత్వం తీసుకున్న అసైన్డ్ భూములకు 100% ప్రైవేట్ భూముల మార్కెట్ రేటు చెల్లించాలి.అసైన్డ్ భూ యజమానులకు 800 చదరపు గజాల స్థలం ఇవ్వాలి.కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.ఈ అసెంబ్లీ సమావేశాల్లో పై డిమాండ్లపై చర్చించి, తగిన చట్టం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని, రాష్ట్ర మంత్రులను, శాసనసభ్యులను సభ వేదికగా కోరడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్,బింగి రాములు,జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల శ్యా మ్,జాయింట్ సెక్రటరీ ఎన్.ఎస్. డేవిడ్, కోయూర్ లాజర్,ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఇషాన్,యువజన నాయకులు,ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్,కిసాన్ వింగ్ నాయకులు నీరాటి ఆంజనేయులు, దుర్గ ప్రసాద్, ఎం. రమేష్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కిసాన్ వింగ్ నాయకులు గువ్వల శివశంకర్,జంగయ్య,పెద్దకం జాల మాజీ ఎంపీటీసీ మల్లెపల్లి శ్రీని వాస్,చిన్న కంజర్ల కౌన్సిలర్,దండు నరసింలు,ఇంద్రేశం మాజీ సర్పంచ్, వెంకటేష్,ఐనోల్ మాజీ సర్పంచ్, ఎల్.స్వామి,ప్రజా చైతన్య కళావేదికఅధ్యక్షులు,జి.సాయిబాబా,రాష్ట్ర నాయకులు,ఎస్సీ రాములు, రాష్ట్ర నాయకులు,బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఉదయం బిజెపి నేతల అక్రమ అరెస్టు లపై జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కులు, గౌరవం, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే తెల్లవారుజామున 4 గంటలకు ఒక పౌరుడిని అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.చట్టం అందరికీ సమానంగా ఉండాలని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయపెట్టడం, వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే ప్రజలకు వెల్లడించాలని, చట్టబద్ధమైన ప్రక్రియను పారదర్శకంగా పాటించాలని డిమాండ్ చేశారు.అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తామని, ప్రజల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా నిలబడతామని గుండె గణేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఏ. లక్ష్మణ్, నాగేశ్వర్ గౌడ్, మక్తా డివిజన్ అధ్యక్షులు జె. శ్రీను, ఆర్.ఆర్. జిల్లా ఎస్.టి. మోర్చా అధ్యక్షులు జి. విజేందర్, జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా దివ్యాంగుల కన్వీనర్ పి. నాగులు, సీనియర్ నాయకులు పాపయ్య, కె. ప్రసాద్, బాలరాజ్ పాల్గొన్నారు.




## హిందూ ఉత్సవ కమిటీకి రూ. 51 వేల విరాళం

**- అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్.**

**తాండూరు, సెప్టెంబర్ 7 :**

రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని హిందూ ఉత్సవ కమిటీకి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్థ్య విఠల్ నాయక్ రూ. 51 వేల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ప్రతి ఏటా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని, ఉత్సవాల నిర్వహణలో భాగంగా తన వంతు సహకారంగా రూ. 51 వేల విరాళాన్ని అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని, ఉత్సవ కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలోహిందూ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బిర్కట్ రఘు, కోశాధికారి అంతారం కిరణ్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలి

**- అసెంబ్లీ ముట్టడి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్**

**తాండూరు, సెప్టెంబర్ 7 :**

విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్ అసెంబ్లీ ముట్టడి చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చాలి డిమాండ్ చేశారు. విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని , ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడించి ఆందోళన చేపట్టారు.అసెంబ్లీ వైపు దూసుకెళ్తున్న బిజెపి శ్రేణులను పోలీసులు తీవ్రంగా అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించిన యు. రమేశ్ కుమార్‌తో పాటు పలువురు జిల్లా ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. డిమాండ్లను పరిష్కరించకుండా ప్రశ్నించే వారిపై అక్రమ అరెస్టులతో అణచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గం అన్నారు. విద్యార్థుల, ప్రజల సమస్యలు పరిష్కరించే




వరకు బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్చార్జ్లు, వివిధ మోర్చాల నాయకులు, మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ధర్నా

**హయత్ నగర్ నీలగిరి వార్త ,(సెప్టెంబర్ 7)**

హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయం ముందు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా సందర్భంగా పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు సరఫరా చేయాలని, ప్రభుత్వ వైద్యశాలలను పటిష్టం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వము పేదలైన ప్రజలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్,ఆర్డిఓ, మరియు తాసిల్దార్ గారికి అనేక పర్యాయాలు విజ్ఞప్తులు చేశామని రాష్ట్ర ప్రభుత్వం కానీ, ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో తాస్సారం చేస్తున్నారని తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు, గ్రామాలలో జీవనం కొనసాగించలేక హైదరాబాదుకు వలసలు వచ్చి అద్దె ఇళ్లలో ఉంటూ తమ జీవనాన్ని దుర్భరంగా గడుపుతున్నారని ఈ పేదలకు కనీసం ఉండడానికి 60 గజాల జాగా ఇచ్చి ఇల్లు నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్వో ద్వారా కలెక్టర్ గారిని కోరుతున్నామని తెలియజేశారు. సాహెబ్ నగర్ లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, పేదలు గుడిసెలేసుకోవడానికి వెళ్తే సిపిఎం నాయకుల పైన పేదలపైన కేసులు పెట్టి జైలుకు పంపారని కానీ అక్రమాలకు పాల్పడుతుంటే ఆ భూమిని కాపాడటంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే ప్రభుత్వ భూములు అనేక చోట్ల దురాక్రమణకు గురి అయ్యి పోయాయని అన్నారు. ఇల్లు లేని వారి లిస్ట్ లను ప్రభుత్వానికి గతంలో ఇచ్చామని మరలా ఇప్పుడు ఇచ్చామని ఆ లిస్ట్ లను పరిశీలించి ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలము లేదా ఇప్పటికే కట్టియున్న డబల్ బెడ్ రూమ్ లను ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. సాహెబ్ నగర్ కళాన్లో 71 సర్వేనెంబర్ ఎకరాలు149:34 గుంటలు, అంతా వీకర్ సెక్షన్ కి ఇచ్చినప్పటికీ ఇంకా భూమి ఆక్రమణకు గురి అవుతుంది. 162 సర్వే నెంబర్ ఎకరాల4:39 ఇప్పుడు మూడెకరాలు కూడా లేని స్థితి, గుంటలు, హయత్ నగర్ నుండి ఇంజాపూర్ దారిలో ఎకరం 1:09 గుంటలు పూర్తిగా అన్యాక్రాంతం అయింది, తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఆక్రమించిన భూమి వెలికి తీసి






పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే ఈ విషయమై కలెక్టర్ గారికి మరియు తాసిల్దారు గారి దృష్టికి గతంలోనే తీసుకురావడం జరిగింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, హయత్ నగర్ సర్కిల్ కమిటీ సభ్యులు చింతపల్లి కృష్ణయ్య, భీమనపల్లి కనకయ్య బిట్రా మూర్తి, కొత్త బిక్షపతి గౌడ్, వెంకన్న ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ సభ్యులు రామస్వామి, లక్ష్మణ్, కాశయ్య రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి.ప్రతిరోజు ప్రతి నిత్యం, ప్రజా సేవ చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని వారం రోజు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మన మియాపూర్ లో నివసిస్తున్న మన ఉపాధ్యాయులను గౌరవించుకున్నాము ఉపాధ్యాయులు సన్మానం మన గౌరవ కార్యక్రమం గా భావించి ఈ కార్యక్రమం ద్వారా ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేట్ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించాము.భావితరాలకు భాటలు వేసే ఉపాధ్యాయులను గౌరవించు కోవడం మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దోనేపూడి రమాదేవి లు పిల్లలకు చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకి బాటలు వేస్తూ వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా వారు కృషి చేస్తారని తెలిపారు. తల్లి,తండ్రి, తరువాత గురువు స్థానం వుంటుంది అని అన్నారు. ఆతరువాత దైవం అంటే, గురువు స్థానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు అని చెప్పారు. రాబోయే రోజుల్లో మా ప్రసాద్స్ ఫౌండేషన్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధి వైపు అడుగులు వేస్తాము అని అన్నారు. ఈ ఉపాద్యాయుల దినోత్సవం సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్క గురువుకి నమస్కారాలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.



## తాత మధు పై డి.ఎస్.పి కి పిర్యాదు చేసిన నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పైన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం:-**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి**

**జిల్లా ప్రధాన కార్యదర్శిబిమేడిపల్లి వెంకటయ్య బి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, , దళిత ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పైబి ఎమ్మెల్సీ తాత మధు చేసిన అత్యంత హేయమైన, నీచమైన, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది ఒక వ్యక్తిపై చేసిన దాడి కాదు – ఇది రాజ్యాంగంపై దాడి, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి,రాజ్యాంగబద్ధమైన, అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ గారిపై కించపరిచేలా మాట్లాడటం... సభా ప్రాంగణంలోనే ఇంత నీచానికి దిగజారడం చరిత్రలో చీకటి రోజు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభలోనూ ఇలాంటి దుర్మార్గం జరగలేదు.అధికారం పోయిందనే అక్కసుతో, ఓర్వలేక ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. ఇది వారి సంస్కారానికి నిదర్శనం.ఎమ్మెల్సీ తాత మధు వెంటనే బేషరతుగా ప్రజలకు, స్పీకర్ కు క్షమాపణ చెప్పాలి.అతన్ని తక్షణమే శాసనమండలి నుండి అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సామ సంజీవరెడ్డి , శ్రీధర్, గణపురం ప్రసాద్, సర్పంచ్లు నర్సింలు,దశరథ్,లక్ష్మణ్,నరసింహా రెడ్డి, సంగమేష్, సురేష్ గౌడ్, మల్లేశం, అశోక్, కుమార్, శంకర్, మండల సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో వేడుకగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం

## - హాజరైన సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ

**మదనపల్లె నీలగిరి వార్త :**

పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ ఆవరణంలో సోమవారం దివ్యాంగులు,వృద్ధుల సంక్షేమం,ఆరోగ్యం,సంతోషం శ్రేయస్సు కోసం శ్రీసత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వెలుగు సంస్థ కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,ఆర్.భాగ్యలక్ష్మీ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించి,స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సంస్థలోని దివ్యాంగ పిల్లలు,వృద్ధ మహిళలు,సిబ్బంది ఇతరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అలాగే సంస్థ నిరంతరం అభివృద్ధి చెందు తూ మరింత మంది దివ్యాంగులు,వృద్ధులకు సేవలు అందించే అవకాశం కలగాలని కోరుకున్నారు.అనంతరం అందరికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి ,వెలుగు ట్రెజరర్ ఎన్.రఘునాథ రెడ్డి సతీమణి రమాదేవి,సూపరింటెం డెంట్ యం.ఉదయ్ కుమార్ రెడ్డి,ఈసి మెంబర్ యం.సుజాత,ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ స్వాతి చక్రపాణి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ యం.స్వీటీ,వెలుగు సిబ్బంది,స్నేహితులు,దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కేసులు నమోదు

## మండల ఎస్సై హారిక

**సిద్ధవటం నీలగిరి వార్త**

ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ భూములు భూ అక్రమాలు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని మండల ఎస్సై హారిక తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆమె సోమవారం మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, రెవిన్యూ డీకేటీ భూములు కబ్జాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని భూ కబ్జా దారులకు ఆమె హెచ్చరించారు ఒకరి స్థలం మరొకరు అన్యాక్రాంతాలు, చేసి గ్రామాల్లో గొడవలు సృష్టించవద్దని ఇటీవల మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన వ్యక్తుల పైన సిద్ధవటం మండల తహసిల్దార్ విజయ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించి కబ్జాదారులపై కేసులు నమోదు చేస్తామని మండల ఎస్సై హారిక తెలిపారు




# పిడుగుపాటు బాధితుడు మణికంఠను పరామర్శించిన రావు అక్షయ్

**పిఠాపురం:( నీలగిరి వార్త)**

యు. కొత్తపల్లి మండలం పాత ఇసుకపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన పిడుగుపాటు ఘటనలో నూకరాజు మృతి చెందగా, ఆయన కుమారుడు మణికంఠ తీవ్రంగా గాయపడి కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ యు. కొత్తపల్లి మండల ఇంచార్జ్ రావు అక్షయ్ సోమవారం ఆసుపత్రికి వెళ్లి మణికంఠను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

పిడుగుపాటు ఘటనపై ఇప్పటికే స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ పవన్ కళ్యాణ్ మణికంఠకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు రావు అక్షయ్ తెలిపారు.అదేవిధంగా కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ట్రస్ట్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, మణికంఠకు అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరినట్లు పేర్కొన్నారు.మణికంఠకు మెరుగైన వైద్యం అందించి, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని రావు అక్షయ్ ఆకాంక్షించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్

**నీలగిరి వార్త:**

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టి, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, వైద్య సిబ్బంది, గజ ఈతగాళ్లు, అగ్నిమాపక పరికరాలను ముందుగానే ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగిల్ విండోలో ఉచిత అనుమతులుగణేష్ ంచారు. రో, అ నిమజ్జనానికి కేటాయించిన సమయం, మార్గం, ప్రదేశాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, నిర్ధారణ లేని వార్తలను నమ్మవద్దని, ఫార్వర్డ్ చేయవద్దని ఎస్పీ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశ విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్--112 లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

# అమరావతి టిడిపి కేంద్ర కార్యాలయంలో లీడర్షిప్ కాంక్లేవ్

## - హాజరైన తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ జి.శంకర్ యాదవ్

**మదనపల్లె నీలగిరి వార్త :**

అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం లీడర్షిప్ కాంక్లేవ్ ముఖ్యమంత్రి,టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ ప్రతిష్టాత్మక కాంక్లేవ్‌కి తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ హాజరయ్యారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పలు అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ కాంక్లేవ్ అద్భుతంగా సాగిందని,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం,ప్రతిపక్ష వైకాపా విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టడం,త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చక్కగా దిశానిర్దేశం చేశారన్నారు.కూటమి ధర్మం పాటిస్తూ మూడు పార్టీల నాయకులను అన్ని నియోజకవర్గాలలో కలుపుకొని పోవాలని సూచించారన్నారు.2024 శాసనసభ ఎన్నికల స్ఫూర్తితో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని తెలిపారన్నారు.సీఎం చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఆసక్తిని కలిగించిందని,పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందనడం సందేహం లేదన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కాంక్లేవ్‌కి రాష్ట్రంలోని టిడిపి ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్చార్జిలు హాజరు కావడంతో సందడి వాతావరణం నెలకొందన్నారు.






# ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పైప్‌లైన్ లీకేజ్

## పైప్‌లైన్ లీకేజీపై అధికారుల నిర్లక్ష్యం ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు.. ధర్నాకు సిద్ధమంటున్న భక్తులు, స్థానిక ప్రజలు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 7 నీలగిరి వార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం సమీపంలో పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి నీరు వృథాగా ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేవాలయం పక్కనే ఉన్న షాపు యజమానులు, స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించేందుకు కనీస చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు.లీకేజీ కారణంగా పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొనడంతో పాటు భక్తులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తే సహించేది లేదని స్థానికులు హెచ్చరిస్తున్నారు. వెంటనే పైప్‌లైన్ లీకేజీని అరికట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే దేవాలయం ఎదుట భక్తులు, స్థానిక ప్రజలతో కలిసి ధర్నా చేపడతామని వారు అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.









# అట్టహాసంగా గుండు పోగుల దివ్య 14వ జన్మదిన వేడుకలు

## కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య ఘనంగా సంబరాలు

**మంత్రాలయం, సెప్టెంబర్ 7 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల చిలకలడోన గ్రామంలో నా స్వగృహం నందు గుండు పోగుల దివ్య 14వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అట్టహాసంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా దివ్యకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ.. తన ముద్దుల కూతురు దివ్య 14వ వసంతంలోకి అడుగుపెట్టడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. ఆమె జీవితంలో ప్రతి అడుగు విజయవంతంగా సాగాలని, ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దివ్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, తన ప్రతిభతో



ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు గుండు పోగులనేపాల్ తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో దివ్య ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అభినందనలు, శుభాకాంక్షలతో వేడుక సందడిగా మారింది.







# శ్రీ భద్రకాళి అమ్మవారికి చీరే సారె సమర్పించిన

**శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ చైర్మన్ గాంతి కృష్ణారెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి అమ్మవారికి మహబూబాబాద్ కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరే సారే పూలు పండ్లు వివిధ రకాల ప్రసాదాలు సమర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ రత్న హోటల్ నుండి శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయం వరకు మహబూబాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, మంచిర్యాల వరంగల్ ప్రాంతాలకు చెందిన సుమారు 400 మంది మహిళలు కోలాటాలు నృత్యాలతో భక్తి పాటల భజనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా చీర సారె సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. వైస్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ నాగజ్యోతి మాట్లాడుతూ ఎంతో శక్తివంతమై నటువంటి భద్రకాళి అమ్మవారికి చీరే సారె సమర్పించడం వల్ల అందరికీ సుఖశాంతులు కలుగుతాయని నమ్మకం ఉన్నట్లు తెలిపారు. ట్రెజరర్ వసంత మాట్లాడుతూ శ్రీ భద్రకాళి అమ్మవారి దీవెనలు అందరి మీద ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజనీర్ రెడ్డి, కే. సమత, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ట్స్ కళాశాల కామర్స్ యూజీ విభాగాధిపతిగా కనకయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ఆర్ట్స్ కళాశాల కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మాదాసి కనకయ్యను కామర్స్ యూజీ విభాగాధిపతిగా నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీకాలం ఒక సంవత్సరం పాటు కొనసాగనుంది.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ రెహమాన్, ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ డి. బిక్షపతి, వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్, అధ్యాపకులు అభినందించారు.



# శివనగర్ లోని వినియోగదారుల సమాఖ్య కార్యాలయంలో

**జాతీయ ప్రతినిధుల సమావేశం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం శివనగర్ లోని వినియోగదారుల సమాఖ్య కార్యాలయం లో జరిగిన జాతీయ ప్రతినిధుల సమావేశం మురహరి కార్తీక్ అధ్యక్షతన జరుగగా మొగిలిచర్ల సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ. వరంగల్ మహా నగర పాలక సంస్థ, వరంగల్ జిల్లా కలెక్టర్ డైరెక్టర్ జెనరల్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా లను బాధ్యులను చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ నెంబర్ 27487/2026 ద్వారా సుదర్శన్ స్వయంగా వేసిన రిట్ పిటిషన్ కోర్టు విచారణ కు స్వీకరించడం జరిగిందని , కార్పోరేషన్ కౌన్సిల్ అడ్వకేట్ కౌంటర్ రిప్లై కోసం ఒకవారం వాయిదా కోరడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా శివనగర్ ప్రాంతమంతా పెద్దఎత్తున ముంపుకు గురికావడం, 2022 సంవత్సరంలో అప్పటి సిటీ ప్లానర్ వెంకన్నగారు ఎ సీ పి సాంబయ్య అందుకు కారణాలుగా ఖమ్మం రోడ్ అగర్తల చెరువు ను పూడ్చడం , అక్కడ నుండి శివనగర్ మీదుగా అండర్ బ్రిడ్జి వరకు దశాబ్దాలుగా ఉన్నట్టి వరదకాలువ దాదాపు 99 ఫీట్ల వెడల్పు తో ఉన్నట్టి దానిని ఆక్రమించి నిర్మించిన 123 భవనాలను గుర్తించామని వాటిని తొలగించి కాలువను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. కానీ అందుకు భిన్నంగా అప్పటి పాలకమండలి అండర్ డ్రైనేజ్ డక్ట్ నిర్మించాలని కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగానికి నడుం బిగించి ఎలాంటి అనుమతులు, ఎక్స్పర్ట్ ఒపీనియన్ రిపోర్టులు లేకుండా కేవలం కాంట్రాక్టర్ - కమీషన్ ప్రాతిపదికన డక్ట్ నిర్మాణం ప్రారంభించి పురాతన చారిత్రక ఖిలా వరంగల్ కోట మట్టికట్టను విధ్వంసం చేసి అసంబద్ధంగా, అశాస్త్రీయంగా, ప్రైవేటు భూములను ఆక్రమించి, నిర్మించిన "రిటైనింగ్ వాల్" పూర్తిగా ఇల్లీగల్ అని, ప్రత్యేక రక్షణ విధానంతో రక్షింప బడుతున్న ఖిలావరంగల్ మట్టికట్ట పెద్ద ఎత్తున విధ్వంసం జరిగినట్లు నిర్ధారిస్తూ వెంటనే తొలగించాలని, కట్టకు 100 మీటర్లవరకు ఎలాంటి నిర్మాణం చేయకూడని నేపథ్యం లో నేరుగా కట్టనే ధ్వంసం చేసి నిర్మించిన ఆ "ఇల్లీగల్ నిర్మాణాన్ని తొలగించాలని కేంద్ర పురావస్తు శాఖ AMAS(ammendment and validation) Act section 30A and 30B ప్రకారం తొలగించాలని కార్పోరేషన్ కు నోటీస్ నం.5/2/WGL/2025-26/746 తేదీ 05-02-2026 ద్వారా పురావస్తు శాఖ కోరింది. ఇంతకు ముందే అనగా 2023 లైన్ WFT/MONT/ASI/2023-24/154 తేది 25-05-2023 ద్వారా కార్పోరేషన్ కమీషనర్ ,సూపరింటెండెంట్ ఇంజనీర్ కు నోటీసులు ఇచ్చింది.అలాగే WFT/MONT/ASI/2023-24/255 ద్వారా తిరిగి కమీషనర్ కు నోటీసులు




ఇచ్చినా కార్పోరేషన్ లో మార్పురాలేదు. చివరగా WGL/GEN-CORRE-SP/25-26/వీ/2750, తేది 18-2-26 ద్వారా జిల్లా కలెక్టర్ కు, WFT/M0NT/ASI/25-26/747 తేది 05-02-2026 ద్వారా కమీషనర్ కో నోటీసులు ఇచ్చింది పురావస్తు శాఖ. ఐతే చిన్న చిన్న కారణాలతో సామాన్యుల మీద విరుచుకు పడే కార్పోరేషన్ ,కలెక్టర్ కార్యాలయాలు , కేంద్ర ప్రభుత్వ సంస్థ నోటీసులు లెక్క చెయ్యక ఇల్లీగల్ పనులు కొనసాగించడం, అక్రమ నిర్మాణాలకు కోట్ల ప్రజాధనం ఖర్చు చెయ్యడం, నగర ముంపుకు కారణాలైన చెరువులు, కుంటలు,వరదకాలువల ఆక్రమణలు తొలగించక పోవడం, ప్రజల సొమ్ము ను ఇటు జీతాలుగా అటు కమీషన్లు గా దోచుకుంటున్న ఈ యంత్రాంగాన్ని నిలదీసి. నగర ప్రజలకు వాస్తవాలు తెలిపి వారిని చైతన్య పరచడమే కాకుండా ఈ ఆక్రమణలు, కార్పోరేషన్ అక్రమాలు చట్టపరంగా కఠిన చర్యలు ఉండేలా ఈ న్యాయ పోరాటం చేస్తున్నట్లు సభ్యులకు వివరించారు. వెంటనే వరద కాలువను పునరుద్ధరించాలని కార్పోరేషన్ ను, ఇల్లీగల్ డక్ట్ రిటైనింగ్ వాల్ ను తొలగించాలని పురావస్తు శాఖని డిమాండ్ చేశారు సుదర్శన్. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైసర్, రిటైర్డ్ ఇంజనీర్ దిద్ది లక్ష్మినారాయణ న్యాయ సలహా సభ్యులైన రాయబారపు భిక్షపతి, ఆర్.ఆనంద రావు. బండి అనిల్ కుమార్ , బాలాజీ సమాఖ్య ప్రతినిధులు రావుల రంజిత్, ఫజల్ అహ్మద్, రాజేష్, నాగరాజు, వెంకట్, కుమార్ రావు తదితరులతో ఈ అంశాన్ని నగర ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

**బల్దియా కమిషనర్ వెంకన్న.**

**ప్రజావాణిలో 88 దరఖాస్తుల స్వీకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని కమిషనర్ టి.వెంకన్న అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను స్పష్టం చేశారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు పంపించి, అధికారులు పరస్పర సమన్వయంతో, మానవతా దృక్పథంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని విభాగాల వారీగా కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కేవలం దరఖాస్తులు స్వీకరించే వేదికగా కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే సమర్థవంతమైన వేదికగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు
- టౌన్ ప్లానింగ్ -- 37
- ఇంజినీరింగ్ -- 30
- ఆరోగ్యం, పారిశుద్ధ్యం -- 07
- రెవెన్యూ -- 09
- నీటి సరఫరా -- 04
- ఎలక్ట్రికల్ -- 01

మొత్తం -- 88 దరఖాస్తులు

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



# పండగలు, జాతరలు, ఊరేగింపులు జరిగే సమయాల్లో వ్యవహారించాల్సిన తీరుపై

**పోలీస్ శిక్షకులకు శిక్షణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శాంతి భద్రతలకు సంబందించి జరిగే పండగలు, జాతరలు, ఊరేగింపులు లాంటి సందర్భాలలో ఎక్కువ జన సమూహం వున్నప్పుడు వారి పట్ల అక్కడ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది వ్యహరించాల్సిన తీరుపై భద్రాద్రి జోనల్ పరిధిలోని పోలీస్ శిక్షకులకు మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించబడ్డాయి.వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబూబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళతో సహ మొత్తం 43మంది పోలీస్ శిక్షకులకు ఏర్పాటు చేసిన. ఈ శిక్షణ తరగతుల్లో ప్రధానంగా పండగలు, జాతరలు, ఊరేగింపులు జరిగే సమయాల్లో అక్కడికి వచ్చే ప్రజలతో పోలీస్ అధికారులు, సిబ్బంది వ్యహరించాల్సిన తీరుపై శిక్షణకు వచ్చిన పోలీస్ అధికారులకు తరగతి గదుల్లో భోధించడంతో పాటు ప్రాక్టీకల్‌గా అధికారులు వివరిస్తారు.వివిధ జిల్లాల నుండి శిక్షణకై తరలివచ్చిన పోలీస్ శిక్షకులు శిక్షణ అనంతరం వారి వారి జిల్లా పోలీస్ యూనిట్లలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇదే తరహాలో శిక్షణ అందించడం జరుగుతుంది.కార్యక్రమములో అదనపు డిసిపిలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, సిటిసి ఏసిపి రమణబాబు, ఆర్.ఐ సింహచలం శ్రీనివాస్, ఇన్స్‌స్పెక్టర్ సూర్యప్రసాద్‌తో ఇతర శిక్షణ కేంద్రం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.






# జోగులాంబ అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించిన ఖమ్మం భక్తులు

**ఎం ఎస్ ఎస్, ఎస్ ఎస్ వేదిక ఆధ్వర్యంలో తరలి వెళ్లిన భక్తులు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 7:**

ఖమ్మం, హనుమకొండ జిల్లాలకు చెందిన మల్లిఖార్జున సేవా సమితి (ఎంఎస్ఎస్), సామాజిక సమరసతా వేదిక (ఎస్ఎస్ వి)ల ఆధ్వర్యంలో ఈ రెండు జిల్లాలకు చెందిన భక్తులు గద్వాల జిల్లా ఆలంపూర్ లోని జోగులాంబ అమ్మవారి దేవాలయానికి వెళ్లి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. శ్రావణమాసం సందర్భాన్ని పురస్కరించుకొని మల్లికార్జున సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు సామాజిక సమరసతా వేదిక ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చా శ్రీదేవి ఆధ్వర్యంలో భక్తులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రావణమాసంలో శక్తి దేవతలకు ఒడిబియ్యం సమర్పించడం ఆచారంలో భాగంగా గత రెండేళ్ల నుండి భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించడం జరుగుతుంది . అందులో భాగంగా శనివారం ఖమ్మం, హనుమకొండ జిల్లాలకు చెందిన చెందిన భక్తులు బయలుదేరి ఆలంపూర్ కు వెళ్లి, అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం సమర్పించారు. అంతకుముందు ఆరుద్ర నక్షత్రంలో శివుడు పుట్టినరోజు సందర్భాన్ని పరిష్కరించుకొని అక్కడ వీరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం11 గంటలకు అమ్మవారికి తలంబ్రాలు బియ్యం, పిండివంటలు, సారె, చలిమిడి లతో ఒడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ రుక్మిణి, మల్లిఖార్జున సేవా సమితి జిల్లా అధ్యక్షురాలు మచ్చా శ్రీదేవి, హనుమకొండ జిల్లా రాజరాజేశ్వరి సమితి అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి, ఖమ్మంకు చెందిన బోయినపల్లి భవాని, జయప్రద, వనం శిరీష రాము తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.





# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' కేటాయించడం పట్ల

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన.**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను కేటాయించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను సుమారు ?10 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అభివృద్ధి చేయడంతో పాటు ఈ పబ్లిక్ స్కూల్ ద్వారా ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అధికంగా ఉన్న పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఆధునిక మౌలిక వసతులతో కూడిన ఉచిత, నాణ్యమైన విద్యను అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా అన్ని రకాల ఆధునిక సదుపాయాలతో చదువుకునే అవకాశం లభిస్తుందని, ఇది నియోజకవర్గ విద్యా రంగంలో ఒక విప్లవాత్మక మార్పు అని కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించడం పట్ల ?నియోజకవర్గ ప్రజల తరపున, విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వినాయక చవితి, నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.**

**బల్దియా కమిషనర్ వెంకన్న.**

**వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాల ఉన్నతాధి కారులతో వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండగ నిర్వహణ, నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేందుకు పలు కీలక సూచనలు చేశారు.వినాయక చవితితో పాటు నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి వసతి, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, క్రేన్లకు ఇంధన సరఫరా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.గణేష్ విగ్రహాలు తరలించే ప్రధాన మార్గాల్లో రహదారులపై ఉన్న గుంతలు, ప్యాచ్‌వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, గత సంవత్సరం చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి అవసరమైన చోట మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.వినాయక మండపాల వద్ద ప్రత్యేక చెత్త బిన్లు ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి నిర్వాహకులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో మండపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నిమజ్జన ప్రదే



శాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటన లు చోటుచేసుకోకుండా డీఆర్ఎఫ్, రెస్క్యూ, మత్స్య శాఖ సిబ్బంది బోట్లతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు. అలాగే హార్టికల్చర్ విభాగం సమన్వయంతో విగ్రహాలు తరలించే మార్గాల్లో వాహనాలకు, భక్తులకు ఇబ్బంది కలిగించే పెద్ద చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, అప్పగి ంచిన బాధ్యతలను నిర్లక్ష్యం లేకుం డా అంకితభావంతో పూర్తి చేయాలని కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్‌లింగం, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ కుమార్, ఆరోగ్య అధికారి డా. రాజేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ" ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 7:**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా దామళ్ళ సత్యనారాయణ నియమితులయ్యారు. గత 20 ఏళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయనకు వివిధ రాజకీయ, సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో బీఎస్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి, సామాజిక, రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆయనను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై మరింత చురుగ్గా పనిచేస్తానని సత్యనారాయణ తెలిపారు.–మల్లన్నకు కృతజ్ఞతలు.తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు దామళ్ళ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

**స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.**

**రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే.**

**తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి.**

**వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతపై అత్యంత హేయంగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలి డిమాండ్ చేసిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్ తెలంగాణ శాసనసభ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న గౌరవనీయ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనపై బీఆర్ఎస్ పార్టీ తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ ఒక దళిత బిడ్డ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఉన్నత స్థానంలో కొనసాగుతుండగా, ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు అదే దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉన్నత పదవిలో కొనసాగడాన్ని



జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలకు దిగడం వారి అహంకారానికి నిదర్శనమని అయూబ్ మండిపడ్డారు.ప్రజల సమ స్యలపై చర్చించాల్సిన శాసనసభ్యులు వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షంలో ఉన్నా తమ వైఖరిని మార్చుకోలేదని విమర్శించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై బీఆర్ఎస్ పార్టీ తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, టౌన్, డివిజన్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్పీకర్‌ను దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**-- టిడబ్ల్యూజేఎఫ్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 7:**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించడం ప్రజాస్వామ్య విలువలకు, శాసనసభ గౌరవానికి విరుద్ధమని పేర్కొంది. ప్రజా సమస్యలపై చర్చించి ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాల్సిన చట్టసభల్లో ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరించాలని ఫెడరేషన్ సూచించింది. రాజకీయ భేదాలు సహజమే అయినప్పటికీ, వాటిని వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యల స్థాయికి తీసుకెళ్లడం సరికాదని స్పష్టం చేసింది. సభలోపల, వెలుపల సభా మర్యాదలు, సంప్రదాయాలను ప్రతి ప్రజాప్రతినిధి గౌరవించాలని టిడబ్ల్యూజేఎఫ్ కోరింది. స్పీకర్ పదవికి ఉన్న రాజ్యాంగపరమైన గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి శాసనసభ్యుడిపై ఉందని పేర్కొంది. ప్రజాప్రతినిధులు తమ మాటతీరులో సంయమనం పాటిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని సూచించింది. రాజ్యాంగబద్ధ సంస్థల గౌరవాన్ని కాపాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమేనని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పేర్కొంది. రాజకీయ విమర్శలను నిర్మాణాత్మకంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు తావులేకుండా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వం తక్షణమేఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి" బిజెపి మండలపార్టీ అధ్యక్షులు మైలారీశెట్టి నాగేశ్వరరావు"

**చలో ఇందిరాపార్క్‌కు వెళ్తున్న బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 07**

మునగాల:ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 40 లక్షల మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఇచ్చిన పిలుపు మేరకు చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ నాయకులను మునగాలలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈసందర్భంగా బీజేపీపార్టీ మునగాల మండల అధ్యక్షుడు మైలారిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం సరికాదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు.అక్రమఅరెస్టులకు భయపడేది లేదు.. విద్యార్థుల కోసం నిరంతరం పోరాడుతాం అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లాకార్యవర్గ సభ్యులు రాణబోతు శ్రీనివాస్‌రెడ్డి, బేతంకపల్లి రెడ్డి, వినోద్, ప్రధాన కార్యదర్శి పనస రమేష్,రెడ్డిపల్లి సైదులు, సీహెచ్ గోవిందాచారి, పీవీ పవన్‌కుమార్, ఎస్.వెంకట్‌రెడ్డి తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.




# ఘనంగా బీరప్ప, మహంకాళి బోనాలు

**పాల్గొన్న మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 7:**

గట్టుప్పల్ మండలంలోని గట్టుప్పల్, తేరట్టుపల్లి గ్రామాల్లో శ్రీ బీరప్ప స్వామి, కామరాతి అక్క మహంకాళి, పెద్దమ్మతల్లి బోనాల పండుగలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో కురుమలు వారి కుల దైవమైన బీరప్ప దేవునికి, అదేవిధంగా ముదిరాజులు పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.?మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సుందరంగా అలంకరించి నెత్తిన పెట్టుకొని అమ్మవార్లకు, స్వామివారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గట్టుప్పల్ గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తేరట్టుపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి బోనాల పండుగ నిర్వహించగా, వల్లూరి శ్రీశైలం ఆధ్వర్యంలోని ఒగ్గు కళాకారులు డప్పు వాయిద్యాలతో అలరించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న కర్నాటి వెంకటేశం, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండె వెంకటేష్ మాట్లాడుతూ బీరప్ప స్వామి, మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరారు.?కార్యక్రమాల్లో గట్టుప్పల్ గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, కురుమ సంఘం అధ్యక్షుడు కుండె సత్తయ్య, కార్యదర్శి మందుల శంకర్, కోశాధికారి కుండె సత్తయ్య, పెద్దకురుమ కుండె శ్రీశైలం, చేలోజీ కుండె మల్లేష్, తేరట్టుపల్లి కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, పెద్దకురుమ బండ నరేందర్, సెల్లోజీ బండ యాదయ్య, మలిగె ఆంజనేయులు, వల్లూరి రమేష్, మలిగె మల్లేష్, కేవైసీఎస్ నాయకులు బండ శ్రీకాంత్, అచ్చిన రాములు, గొరిగె యాదయ్య, దెండె యాదయ్య, బండ నాగరాజు, ముదిరాజ్ సంఘం పెద్దలు కట్ట యాదయ్య, కట్ట యాదగిరి, కట్ట లింగస్వామి, ప్రభాకర్,
గ్రామస్థులు పాల్గొన్నారు.





# 100 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు పంపిణీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 7:**

రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు నడుపుచున్న ఖమ్మం రోటరీ ట్రస్ట్ ద్వార 100 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారుచేయబడిన కృత్రిమ కాళ్ళను సోమవారం పంపిణీ చేశారు. ఈ ప్రాజెక్టు వ్యయం మొత్తము 4,85,000/- (నాలుగు లక్షల ఎనబది వేలు). అమెరికాలోని ఏకం, యూఎస్ఏ వారు విరాళముగా అందజేశారు. ప్రస్తుత సంవత్సరము వారు నాలుగు లేదా ఐదు దఫాలుగా సహాయము చేయుచూ ప్రమాదవశాత్తు, మధుమేహవ్యాధి ఇతర కారణముల వలన కాళ్ళు కోల్పోయిన వారికి ఉచితముగా జైపూర్ సాంకేతికతతో కాళ్ళను ఖమ్మంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం యందు తయారుచేసి బాధితులకు అందజేస్తున్నారు. వారి సేవలను పలువురు వక్తలు కొనియాడినారు. ఈ కార్యక్రమములో ఖమ్మం రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్ , కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కోశాధికారి వంగల జగన్నాథం , సర్వీస్ కోఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు హరి శ్రీనివాస్ , కార్యదర్శి ప్రసాద్ , కోశాధికారి రామకృష్ణ , నల్లమోతు రవీంద్రనాథ్ మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .




# గుండెపోటుతో మృతి చెందిన సోని కుటుంబానికి పరామర్శ

**గడ్డం ఇందుప్రియ, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డు సిద్ధి వినాయక కాలనీకి చెందిన సోని (42) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సోని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ప్రార్థించారు.



# 10న చలో హైదరాబాద్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్7:**

ఈనెల 10న హైదరాబాదులో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా జరిగే ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు తరలిరావాలని కోరింది. ఖమ్మం పెన్షనర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పెన్షనర్లు, ఉద్యోగుల పట్ల ఒకే విధమైన వైఖరిని అవలంబిస్తున్నాయని విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయడం సరికాదన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, ఆర్ ఆర్ సి కమిటీ నివేదికను ప్రకటించి వెంటనే అమలు చేయాలని, మార్చి 2024 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లతో కలిసి ఖమ్మం జిల్లా నుంచి వేలాదిగా తరలివెళ్లి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. అనంతరం చలో హైదరాబాద్ గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. పూర్ణచంద్రరావు, ఆర్. దుర్గాదేవి, ఉపేందర్‌రావు, జానయ్య, కృష్ణారెడ్డి, ఖాజా మొయినుద్దీన్, సి. బాబురావు, నగర శాఖ నాయకులు రాధాకృష్ణ, రమేష్, వెంకటేశ్వర్లు, చావగాని బాబు, రమణ, యాదవ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

**బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి**

**ప్రజావాణిలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 07**

మునగాల:ప్రజావాణిలో ఎంపీడీవో,కు బీ.ఆర్.ఎస్. ఆధ్వర్యంలో వినతిపత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,గత బీ.ఆర్.ఎస్. ప్రభుత్వహయాంలో అమలు చేసినసంక్షేమపథకాలను పునరుద్ధరించి అర్హులైన ప్రజలందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ మునగాల బీ.ఆర్.ఎస్. మండలపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బీ.ఆర్. ఎస్. నాయకులు మాట్లాడు తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహిళలకు నెలకు రూ.2,500, రైతులకు,ఎకరాకు రూ.15,000 రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000, వరికి క్వింటాల్,కు రూ.500 బోనస్, నిరుద్యోగ భృతి,200యూనిట్లఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్ల పెంపు, రూ.2 లక్షలపం టరుణ మాఫీతదితర హామీలను పూర్తిస్థాయిలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత బీ.ఆర్. ఎస్.ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా,ఆసరాపెన్షన్లు,కంటి వెలుగు,గొర్రెలపంపిణీ, దళితబంధు,బీ.సీ.బంధు తదితర సంక్షేమపథకాలను నిలిపివేయకుండా పునరుద్ధరించాలనికోరారు.పాల్గొన్న ముఖ్యనాయకులుఈకార్యక్రమంలో మునగాల బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్,పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ,రామిరెడ్డి, సర్పంచులు రాంపంగ సుందర్, బూసి వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటీసీ కోలా ఉపేంద్రరావు, పాల్గొన్నారు.అలాగే గ్రామశాఖఅధ్యక్షులు ఉడుం కృష్ణ,ఆదిరెడ్డి,గోవిందరెడ్డి, లక్ష్మారెడ్డి,వెంకన్న,బొమ్మచిన్న వెంకన్న,సీనియర్ నాయకులు ప్రదీప్,సైదా,మణికంఠ,దొంగరి శ్రీనివాస్,సైదులు,లక్ష్మయ్య, నరసయ్య,ఆంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు,గతంలోఅమలుచేసిన సంక్షేమపథకాలను కొనసాగించి పేదలు,రైతులు,మహిళలు, విద్యార్థులు,కార్మికులకు న్యాయంచేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.





# భూమి కోసం అన్నదమ్ముల ఆత్మహత్యాయత్నం.. ముకుందాపురంలో ఉద్రిక్తత

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 07**



మునగాల:తమవారసత్వ భూమిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టవద్దని కోరుతూ ఇద్దరు అన్నదమ్ములు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు సకాలంలో స్పందించి వారిని నచ్చజెప్పడంతో ఇద్దరూ క్షేమంగా కిందకు దిగివచ్చారు.ముకుందాపురం గ్రామానికి చెందిన పందిరి పుల్లారెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి అన్నదమ్ములు. తమ కుటుంబానికి సుమారు 80 సంవత్సరాలుగా వారసత్వంగా వస్తున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు. గతంలో తమ భూమి మీదుగా ఎన్ఎస్పీ కాలువ వెళ్లగా, మిగిలిన భూమిలో సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని పేర్కొన్నారు.అయితే నెల రోజుల క్రితం గ్రామ పెద్దలు తమ భూమిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారని వారు వెల్లడించారు. తమ భూమిలో నిర్మాణం చేపట్టవద్దని గ్రామ పెద్దలు, అధికారులను కోరినప్పటికీ తమ విజ్ఞప్తిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం మండల ఆర్ఐ, ఆర్అండ్‌బీ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్, పలువురు వార్డు సభ్యులు అక్కడికి వచ్చి జేసీబీ సహాయంతో తమ గడ్డివామును తొలగించారని అన్నదమ్ములు ఆరోపించారు. తమకు నష్టం కలిగించవద్దని అధికారులను వేడుకున్నప్పటికీ స్పందన లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన తాము పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు.గ్రామస్థుల చొరవతో తప్పిన ప్రమాదంఅన్నదమ్ములు వాటర్ ట్యాంక్ ఎక్కిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వారికి నచ్చజెప్పి కిందకు తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు.మా భూమిపైనే ఎందుకు చర్యలు?'తమ భూమి విషయంలో అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పందిరి అన్నదమ్ములు ఆరోపించారు. ఎన్ఎస్పీ పరిధిలోని భూముల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అధికారం సంబంధిత శాఖకు ఉంటే, తమ భూమి విషయంలో కూడా అదే విధానాన్ని పాటించాలని కోరారు. అయితే ఇతరుల భూముల విషయంలో కాకుండా తమ భూమిపైనే ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.తమ భూమికి సంబంధించిన హక్కులు, రెవెన్యూ రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని, భూ వివాదం పరిష్కారం అయ్యే వరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని, భూమి హక్కులపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వేద సంస్కృతి పాఠశాలలో ఉపాధ్యాయలు రఘురాంకు సన్మానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో, సమాజానికి సరైన మార్గం చూపడంలో గురువుల పాత్ర అమూల్యమైనదని విశ్రాంతి సంస్కృతి పాఠశాల ఉపాధ్యాయులు మహాదేవమణి అన్నారు. కొవ్వూరు ఆంధ్ర గిర్వాణ విద్యాపీఠం వేద సంస్కృతి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ కొవ్వూరు మండలం వేములూరు డిఏవిపాఠశాల హెచ్ఎం ఎం. రఘురామ్‌ను ఘనంగా సన్మానించారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కేవలం విద్యను అందించడమే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలను, సంస్కారాన్ని పెంపొందించడంలో కీలక భూమిక పోషిస్తారు. అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞానజ్యోతులు వెలిగించే గురువుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది.ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖ ప్రాంత కన్వీనర్ జి.బి.వి. సుబ్రహ్మణ్యం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నింగికేగిన భాస్కరుడు

**భాస్కరాచారి మరణం హిందూ సమాజానికి తీరని నోటు**

**ఒక గొప్ప దేశభక్తుని కోల్పోయింది!**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేశాన్ని ప్రేమించాలి భారతదేశము నా మాతృభూమి దేశ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు తన ఊపిరి ఉన్నంతవరకు దేశభక్తి పరితపించి తుది శ్వాస విడిచారు పట్టణానికి చెందిన చొల్లేటి భాస్కరాచారి. దేవరకొండ పట్టణానికి చెందిన స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ మద్దిరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి అకాల మరణం చెందారు. ఆయనను చూస్తే ఓ చత్రపతి శివాజీ గుర్తుకు వస్తారు. ఆయన వస్త్రధారణ అహంభావాలు మీసం మేలేసి దర్పం ప్రదర్శిస్తారు.చిన్నతనం నుండి దేశభక్తి కలిగిన భాస్కరాచారదేశం నాకేమిచ్చింది ..దేశానికి నేనేం చేయాలి అనే గొప్ప సంకల్పంతో జీవించారు. ఆయన దేశభక్తిని మాటల్లో వర్ణించలేనంతగా రూపుదిద్దుకున్నారు. జాతీయ భావాలు రాష్ట్రీయ స్వయంసేవ సంఘంలో స్వయంసేవక్ గా ఆయన అందించిన సేవలు ఆర్ఎస్ఎస్ మర్చిపోదు. దేశభక్తి దేశ నాయకులంటే వినలేని అభిమానందేశం పట్ల ఆయనకు ఉన్న ప్రేమ ఎంతో ఆయన కుమార్తె కుమారుడికి సైతం దేశ నాయకుల పేర్లు పెట్టాడు అంటే ఆయనకు ఉన్న ప్రేమ ఎంతో చెప్పవచ్చు. ఇంటి నిండా దేశ నాయకుల చిత్రపటాలుదేశభక్తి దేనితో కలవలేం అలాంటిది ఆయన ఇంటిలో దేశ నాయకుల ప్రేమ ఆ రోజున జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి నోటుబుక్కులు పెన్నులు సైతం మంచి ఆ రోజంతా ఆనందంగా గడపడం ఆనవైతిగా వస్తుంది ఆ రోజు నూతన వస్త్రాలను ధరించి తాను పుట్టినరోజు కంటే ఎక్కువగా జరుపుకుంటారు. వివిధ వర్గాల వారికి ఆహ్వానించి వారికి అల్పాహారాన్ని ఏర్పాటు చేసి అనంతరం జాతీయ జెండాను ఎగరవేయడంతో పాటు వందలాది మంది విద్యార్థులకు మిఠాయిలు పంచి దేశభక్తిని భవిష్యత్తు తరాల విద్యార్థులకు తెలియజేసే విధంగా ఒక పండుగ వాతావరణంలో ఆయన దుకాణం ముందు జెండాను ఏర్పాటు చేసి ఎగురవేస్తూ జాతీయ భక్తుని చాటారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడిన చోల్లేటిమట్టి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని బంక మట్టిని తీసుకువచ్చి వేలాదిగా గణేష్ విగ్రహాలను తన దుకాణం ముందు తయారు చేసి ఉచితంగా పంపిణీ చేసిన మహోన్నతమైన వ్యక్తి సాంప్రదాయాలను కొనసాగిస్తూ గణేష్ విగ్రహాలను ప్రతి వినాయక చవితికి వందలాదిగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడినాడు. రంగులతో కూడిన వినాయకులను ఏర్పాటు చేసి అనంతరం నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యం జరుగుతుందని ఆ తర్వాత వాటిని తాగేటువంటి పశుపక్షాదులు మరణిస్తాయని ఓ గొప్ప సంకేతాన్ని చాటాడు.పర్యావరణం ప్లాస్టిక్ అంతమొందించడమే ఆయన ముఖ్య ఉద్దేశం దేశ నాయకుల ఆదేశాలను తూచా తప్పకుండా ప్రకృతిని కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని సంకల్పంతో మట్టి విగ్రహాలను అనేక సంవత్సరాలుగా తయారు చేస్తూ వారి విగ్రహాలను తీసుకోవడానికి ఎంతోమంది ముందుకు వచ్చిన సంఘటనలు ఉన్నాయి. మహాత్మా గాంధీ విగ్రహం చేయి దుండగుల ధ్వంసం అయిన సంఘటన ఆయనను కలిసి వేసింది దేవరకొండ పట్టణంలోని గాంధీ బజార్ లో గాంధీ విగ్రహాన్ని కొన్ని సంవత్సరాల క్రిందట దుండగులు రాత్రి సమయంలో చేయి విరగగొట్టడంతో ఆ సంఘటన ఆయనను ఎంతో కలిసి వేసింది. జాతీయ నాయకుడి విగ్రహాన్ని దుండగులు వంశం చేయడం పట్ల ఆయన ఎంతోమంది పట్టణవాసులను కదిలించారు ప్రభుత్వం వెంటనే దోసెలను శిక్షించాలని కోరుతూ నిరాహార నిరాహార దీక్షకు పూనుకున్నాడు.గాంధీ విగ్రహం చేయి విరగొట్టిన దుండగులను శిక్షించాలని నిరాహా దీక్షకు పూనుకున్న చోల్లేటిలి ఆనాటి సంఘటన పట్ల చొల్లేటి భాస్కరాచారి నిరాహార దీక్ష ఎంతో మందిని కదిలించింది దుండగులను శిక్షించాలని తిరిగి యధావిధిగా గాంధీ విగ్రహ చేతిని పునర్నిర్మానించాలని పూనుకున్నాడు ఆ తదనంతరం అధికారులు స్పందించి గాంధీ విగ్రహ చేతిని యధావిధిగా ఏర్పాటు చేశారు. హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మొదటి వరుసలో నిలిచిన భాస్కర చారి శివాజీ జయంతి ఉత్సవాలను నిర్వహించడంలో ఆయన ఒక ప్రత్యేకత ఉంది శివాజీ గెటప్ లో ముస్తాబై శివాజీ కి ఇష్టమైన అశ్వాన్ని సైతం ఆయన పట్టణానికి రప్పించి దానిపై ఖడ్గంతో పట్టణ పురవీధుల గుండా శివాజీ యొక్క పౌరుషాన్ని సాహసాన్ని తెలియజేశారు. ప్రతి హిందూ ఉత్సవాలలో తాను మొదటి వరుసలో ఉంటూ అనేక కార్యక్రమాలలో



పాల్గొనడంతో పాటు దేవాలయాలను పరిరక్షించాలని ఆయన చేసిన కృషి దేవరకొండ పట్టణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు. చొల్లేటి భాస్కరాచారి మరణించినప్పటికీ ఆయన ప్రతి దేవాలయం ధార్మిక కార్యక్రమాలు దేశభక్తి రాష్ట్రీయ స్వయంసేవక సంఘంలో అడుగడుగున ఆయన కనిపిస్తారు అన్నది నిజం.ఆయన లేని లోటు కుటుంబానికి తీరని లోటు ఆయన ఇనలేని సేవలు అందించి తిరిగిరాని లోకానికి చేరుకున్న ఆ వేదను కుటుంబానికి తీరని లోటు అనేక కార్యక్రమాలలో డబ్బును సైతం వెచ్చించి చేసేటువంటి కార్యక్రమాలను సైతం కుటుంబ సభ్యులు కూడా ఆయనను ప్రోత్సహించారు మట్టిలోని మాణిక్యంగా ఒక మంచి మానవత్వం ఉన్న హిందూ వాదిగా మరిచిన ఆయన మరణం చిరస్థాయిగా అజనామరణంగా ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని గుర్తు చేసుకుంటున్నారు.

# మద్దిపాటి వెంకటరాజు వ్యాఖ్యలను ఖండించిన తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి:**

కొవ్వూరు శాసనసభ్యులు హుందాగా వ్యవహరించాలని, రాజకీయ విమర్శలు మాని కులాలను కించపరిచేలా మాట్లాడుతున్నారని కాపు నేత తోట రామకృష్ణ అన్నారు కొవ్వూరులో విలేకరుల సమావేశంలో తోట రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజురాజు 'పిల్ల కాపులు' అంటూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.దివంగత మాజీ మంత్రి, ప్రముఖ కాపు నాయకుడు జక్కంపూడి రామ్మోహన్ రావును అవమానించడం అంటే యావత్ కాపు జాతిని అవమానించడంతో సమానమని రామకృష్ణ అన్నారు. జక్కంపూడి దంపతులు దళిత అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని అంకితం చేసి, ఆ దిశగా పోరాడి మూడుసార్లు జైలుకు వెళ్లిన గొప్ప నాయకులని గుర్తు చేశారు. జక్కంపూడి రాజాపై విమర్శలు చేయడం సరి కాదని మద్దిపాటి వెంకట్ రాజు పై దేవరపల్లి, తాడేపల్లిగూడెం, గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే కేసులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించుకోవాలని ఎద్దేవా చేశారు.రాజకీయాలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి దిగజారుడు మాటలు మాని, నియోజకవర్గంలోని పొగాకు రైతులకు న్యాయం చేయాలని మరియు స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేవలం పాదయాత్రలు చేసినంత మాత్రాన రాజకీయ విజయాలు రావని హితవు పలికారు.కాపు నాయకులు చౌటుపల్లి వీరన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు రాజకీయంగా విమర్శలు చేసుకోవడంలో అభ్యంతరం లేదని, అయితే వ్యక్తిగతంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని చౌటుపల్లి వీరన్న అన్నారు. జక్కంపూడి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా తగిన రీతిలో స్పందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నామా ప్రకాశం జి శివరామకృష్ణ కాపు నాయకులు పాల్గొన్నారు



## తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తమిళనాడు లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారిని ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చైర్‌పర్సన్‌కు ఆలయ అధికారులు,అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి మూలవిరాట్‌నుదర్శించుకుని,ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.దర్శనం అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాలతో కామారెడ్డి పురపాలక సంఘ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతిఒక్కరూ సహకరించాలని, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు శ్రమిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమార్, బిసి సంఘం అధ్యక్షులు నీల నాగరాజు, పోచమ్మల శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తమిళనాడు లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసి అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరిపై శ్రీ అరుణాచలేశ్వరుడి అనుగ్రహం ఉండాలని, మన పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,పోచమ్మల శ్రీనివాస్,అర్చకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ కార్మిక సంఘం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు అన్యాయం - మిర్యాల రాజిరెడ్డి..**

**అభివృద్ధికి చిరునామా కేసీఆర్ - బాల్క సుమన్..**

**ఉద్యమానికి వేదిక పరిరక్షణ సదస్సు - కొప్పుల ఈశ్వర్.**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఆదివారం సాయంత్రం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి, బాల్క సుమన్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వెయ్యి రోజుల్లో జరిగింది ఏమిటని ప్రశ్నించారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఎన్నికల మేనిఫెస్టో అంటూ హామీల పత్రాన్ని ఇంట్లో దేవుడు ఫోటో వద్ద పెట్టుకోవాలని భట్టి విక్రమార్క చెప్పిన విషయాన్ని ఎద్దేవా చేశారు. సింగరేణిని స్కామ్ ల మాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ వ్యవసాయ రంగంలో పండిన పంటలు కొనే నాథుడు లేదని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఫీజులు రియంబ్రెస్మెంట్, టెక్నికల్ విద్య వ్యవస్థ అన్నిట్లో జరిగింది పెద్ద మోసం అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ సింగరేణి స్థలంలో మూడు వేల నాలుగు వందల కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఘనత గులాబీ పార్టీకి సొంతం అన్నారు. మందమర్రిలో గిరిజన చట్టం కారణంగా పట్టాల పంపిణీ చేయలేకపోయాము అని చెప్పుకొచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా బాల్క సుమన్ ఉన్న సమయంలో సింగరేణి అప్పటి సి అండ్ ఎండీ తో నేరుగా మాట్లాడి మూడు వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. కార్మికులు తట్ట చమ్మాస్ తిరగేసి హక్కులు సాధించుకున్నారని అన్నారు. మా తాత కేంద్ర మంత్రి కాదని, తన తండ్రి మంత్రి కాదని తనకు టివి చానల్, పేప్పర్ లేదని అన్నారు. మేము మాట్లాడితే కేసులు పెడుతున్నప్పుడు ముఖ్యమంత్రి మాట్లాడితే కేసులు ఎందుకు పెట్టడం లేదని అన్నారు. సింగరేణి సంస్థలో తమ హయాంలో రాజకీయ జోక్యం లేదని చెబుతూ దసరా పండుగ సమయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి కార్మికులకు లాభాల వాట అందించామని తమ యూనియన్ నాయకులు కార్మికుల కోసం పని చేసే వాళ్ళని అన్నారు. సింగరేణి సంస్థ కార్మికులకు సొంతం అంటూ కేసీఆర్ ప్రభుత్వంలో సింగరేణి పూర్వవైభవం వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వపు అంధకారంలో సింగరేణి అధోగతి పడుతుందని అన్నారు. కుక్కను చంపాలంటే ముందుగా పిచ్చి కుక్క అని ముద్ర వేసే తిరుగ సింగరేణి సంస్థను నష్టాల్లోకి నెట్టే కుట్ర జరుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ పై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని సింగరేణి





లేని ప్రాంతంగా ఈ ప్రాంతాన్ని ఊహించుకోగలమా అంటూ ప్రశ్నించారు. చివరివరకు కోట్లాడినోడే సిపాయి అని కేసీఆర్ చెబుతారని కార్మికులు తమ మనుగడ కోసం సింగరేణి అస్థిత్వం కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఓడిపోతుందని ఇది నేను చెప్పడం లేదని కార్మిక శాఖ మంత్రి వివేక్ చెప్పారని తను సైతం ఓడిపోతానని మంత్రి చెప్పారని అన్నారు. కేసీఆర్ వస్తున్నారని కాళేశ్వరం వేదికగా కేసీఆర్ మాట్లాడుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. గులాబీ అనుబంధ కార్మిక సంఘంలో నూతన మార్పులతో నవశాఖానికి నాంది పలుకుతామని యువకులకు బాధ్యతలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణి పరిరక్షణ సదసు సమావేశం నిర్వహించడం అభినందనీయం. కేసీఆర్ అప్పు చేసింది ప్రజల కోసం ప్రాజక్తల కోసం అని నీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు అని కాంగ్రెసు పార్టీ నేత నెహ్రూ చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో చెరువులు, ఆసుపత్రులు, విద్య, వైద్యం, ఉపాధి కోసం కేసీఆర్ అప్పు చేస్తారని తన కుటుంబం కోసం చేయలేదని అన్నారు. ఈ సదస్సులో మున్సిపల్ చైర్మన్ సంధ్యారాణి, మూల రాజిరెడ్డి, మేడిపల్లి సంపత్, బడికేల సంపత్, ఈశ్వర్, శివ, బెల్లం అశోక్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు..

# ఒక్క 112 కాల్.. తప్పిన పెను విషాదం

**బిడ్డతో వెళ్లిన మహిళను సకాలంలో గుర్తించి కాపాడిన దోమకొండ పోలీసులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ మహిళ.. తన బిడ్డను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందని అందిన సమాచారం కుటుంబ సభ్యుల్లో ఆందోళన కలిగించింది. వెంటనే డయల్--112కు సమాచారం అందించారు. క్షణం ఆలస్యం చేయకుండా స్పందించిన దోమకొండ పోలీసులు తల్లీబిడ్డ ప్రాణాలను కాపాడి, ఓ విషాదాన్ని తప్పించారు. దోమకొండ గ్రామ పంచాయతీ సమీపంలో భార్యాభర్తల మధ్య గొడవ అనంతరం ఓ మహిళ తన బిడ్డను తీసుకుని వెళ్లిపోయినట్లు డయల్--112కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రో కార్ సిబ్బంది కానిస్టేబుల్ సాయిబాబా, హోంగార్డ్ రాజు రంగంలోకి దిగారు.మహిళ కోసం గాలింపు చేపట్టిన సిబ్బంది గుండ్ల చెరువు కట్ట సమీపంలోని దారిలో ఆమెను బిడ్డతో కలిసి గుర్తించారు. ఆమెతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుని, సముదాయించి కౌన్సెలింగ్ ఇచ్చారు.అనంతరం మహిళను, చిన్నారిని సురక్షితంగా భర్త, అత్తకు అప్పగించారు. సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో తల్లీబిడ్డను కాపాడిన పెట్రోల్ కార్ సిబ్బంది సాయిబాబా, రాజును పోలీసు అధికారులు అభినందించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. "ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు. ఎంతటి క్లిష్ట పరిస్థితి ఎదురైనా ధైర్యంగా ఉండాలి.




ఆపదలో ఉన్నవారు వెంటనే డయల్--112కు సమాచారం అందించాలి. ప్రజల ప్రాణరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు" అని తెలిపారు.ఒక్క ఫోన్ కాల్.. రెండు ప్రాణాలకు రక్షణ.ఆపదలో వెంటనే డయల్--112కు కాల్ చేయండి.తక్షణ స్పందన చాకచక్యంగా వ్యవహరించిన దోమకొండ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అధికారులకు అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల నుంచి 58 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఇతర శాఖల సమన్వయం అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని నిర్ణీత సమయంలో చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి దరఖాస్తులపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు.ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డీఆర్వో పాండు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# వన మహోత్సవ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వద్దు

**శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమం కింద శాఖల వారీగా నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన మొక్కల నాటకం, శాఖల వారీగా సాధించిన పురోగతి, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మొక్కల నాటకంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, నాటిన మొక్కలను సంరక్షించి వాటిని పెంచే బాధ్యతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కూడా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి సమీక్షించారు. మండలాల వారీగా నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని, లబ్ధిదారుల వారీగా ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జెడ్పీ సీఈవో చందర్, పీడీ దామోదర్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రవితేజతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.